



# మన దునియా

RNI Number TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తున్న మన దునియా

రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం... 9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 326 | జులై 24 శుక్రవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# కృష్ణవేణి కాలేజీకి డీఐఈఓ అండదండలు...?

ఫిర్యాదులు వచ్చినా చర్యలు శూన్యమా...?

తనిఖీలు లేకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రుల్లో అనుమానాలు..!

డివిఈ ఓ అండతో కళాశాల యాజమాన్యానికి రక్షణ ఏందుకు?




**మన దునియా,హనుమకొండ:జులై 23**

హనుమకొండలోని కృష్ణవేణి కాలేజీ వ్యవహారం రోజురోజుకూ చర్చనీయాంశంగా మారుతోంది. కాలేజీ నిర్వహణపై వివిధ ఆరోపణలు, అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ సంబంధిత అధికారుల నుంచి స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని పలువురు అంటున్నారు.ప్రత్యేకంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డీఐఈఓ) కార్యాలయం ఈ వ్యవహారంపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకుందనే విషయంలో స్పష్టత లేకపోవడంతో, కాలేజీకి అధికారుల అండదండలు ఉన్నాయా అనే సందేహాలు వినిపిస్తున్నాయి.కాలేజీ అవసరమైన అన్ని నిబంధనలు పాటిస్తుందా? గుర్తింపులు, అనుమతులు పూర్తిగా ఉన్నాయా? మౌలిక సదుపాయాలు, అర్హత కలిగిన అధ్యాపకులు, విద్యార్థుల భద్రత వంటి అంశాలపై ఎప్పుడైనా సమగ్ర తనిఖీలు

(మిగతా 2వ పేజీలో..)

# మొండికి పోయి తొండికి దిగి

### కేసీఆర్ కూడా ఇట్లనే చేసిండు..!

**మన దునియా,న్యూఢిల్లీ:జులై 23**

అధికారంలో ఉన్నప్పుడు కన్నుమిన్నూ కానరాదు. అందులోనూ ఇక మేమే దిక్కు.. మాకు ప్రత్యామ్నాయం లేదు అనే ఆలోచన మెదడుకు ఎక్కినప్పుడు.. ఇక తాము చెప్పిందే వేదం అనుకుంటారు.పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అనే మూర్ఖత్వం కూడా వచ్చి చేరుతుంది. ప్రతిపక్షం ఇక లేనే లేదు. జనం మమ్మల్ని కాదని ఇంకొకరి చూసే పరిస్తితే లేదనే అహం తలెకెక్కి.. అధికార దర్పం మిడిసిపాటు కూడా తోడైతే.. ప్రజాందోళలు కనిపించవు. వారి ఆకాంక్షలు కళ్లకు ఆనవు. న్యాయమైన

(మిగతా 2వ పేజీలో..)



# కేటీఆర్ బర్త్ డే.. దావత్ కావాలంటూ సీఎం రేవంత్ ఫన్నీ కామెంట్

**మన దునియా,హైదరాబాద్: జులై 23**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ బర్త్ డే వేడుకలకు సర్వం సిద్ధం చేసిన సీఎం రేవంత్ రెడ్డి చేసిన ట్వీట్ వైరల్‌గా మారింది.శుక్రవారం కేటీఆర్ బర్త్ డే వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పార్టీ నేతలు ఏర్పాట్లు చేశారు. దీంతో విషెస్



(మిగతా 2వ పేజీలో..)

# విద్యార్థుల పక్షాన మేం ఉన్నాం: గాంధీ స్మృతి వద్ద రాహుల్ గాంధీ నిరసన దీక్ష

- నీట్-యూజీ 2026 పేపర్ లీక్ బాధితులకు విపక్షాల మద్దతు
- గాంధీ స్మృతి వద్ద రాహుల్ గాంధీ నేతృత్వంలో నిరసన కార్యక్రమం
- మొబైల్ ఫ్లాష్‌లైట్లతో విద్యార్థులకు సంఘీభావం తెలిపిన ఎంపీలు
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్
- విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని స్పష్టం

నీట్-యూజీ 2026 పరీక్ష పేపర్ లీక్ వివాదంతో నష్టపోయిన విద్యార్థులకు అండగా నిలుస్తూ ప్రతిపక్ష 'ఇండియా' కూటమి

(మిగతా 2వ పేజీలో..)



# ప్రధాని మోదీ హామీ.. గంటల్లోనే కార్యాచరణ.. పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం

- ఫాస్ట్-ట్రాక్ కోర్టుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు
- కొత్త యాంటీ-చీటింగ్ చట్టం కింద పేపర్ లీకేజీ కేసుల విచారణ
- దోషులుగా తేలితే 5 ఏళ్ల జైలు, రూ.10 లక్షల వరకు జరిమానా
- తొలి దశలో నాలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక కోర్టుల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం
- యువత భవిష్యత్తుతో ఆడుకునే వారిని వదిలిపెట్టేది లేదన్న మోదీ

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పేపర్ లీకేజీ కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా, వేగంగా న్యాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. ఈ మేరకు ఫాస్ట్-ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# మొండికి పోయి తొండికి దిగి

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్లు కూడా తమను వెక్కిరిస్తున్నట్టుగా, ప్రశ్నిస్తున్నట్టుగా.. రెచ్చగొడతాయి.అందుకే మీరెంత చేసినా.. ఏం చేసినా.. చివరకు ఎండ్రిన్ తాగి చచ్చినా మేము పట్టించుకోము .. అనే దాకా తెస్తుంది పరిస్థితి. ఇప్పుడు అచ్చంగా అదే జరుగుతోంది కేంద్రంలో. బీజేపీ పెద్దలు చేస్తున్నదిదే. తెలంగాణలో కేసీఆర్ సర్కార్ చేసిందీ ఇదే. ఇక్కడ అంతా వెలగబెట్టేసినం.. ఇక జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుతామని పార్టీ పేరును బీఆరెస్‌గా మార్చి.. ఢిల్లీ రాజకీయాలకు ఏగిన కేసీఆర్ విఫల చరిత్ర.. తెలంగాణ సమాజం ముందు ఉంది. అచ్చంగా ఇప్పుడు కేంద్రంలోని మోడీ సర్కార్ చేస్తున్నది కూడా ఇట్లనే ఉంది. జరిగిన పొరపాటుకు నైతిక బాధ్యత వహిస్తూ తమంతట తాము రాజీనామా చేయాల్సి ఉండగా.. చేయకపోగా.. చేయమని ఒత్తిడి చేస్తున్న విద్యార్థులు.. తమ భవిష్యత్‌ను కాలరాసిన నేతపై ఏదీ చర్య అని ఢిల్లీ వీధులెకెక్కితే.. ఇది ఉగ్రవాద చర్య అని, అసాంఘిక శక్తుల ప్రోద్బలమని బురద జల్లే ప్రచారానికి తోడు.. జలియన్ వాలాబాగ్‌లో బంధించి చంపినట్టుగా.. చుట్టూ పోలీసు మూక ఏకమై దాడి చేసి.. దీన్ని కూడా సమర్థించుకునే పాలన ఇవాళ ఢిల్లీలో దేశం చూస్తోంది. తెలంగాణలో అప్పుడు పదేళ్లూ.. కేసీఆర్ ఏం చేసినా.. బంగారు తెలంగాణ కోసమే.. తెలంగాణ జాతి అభివృద్ధి కోసమే అన్నట్టుగా కలరింగు ఇచ్చుకున్నారు. ఏ జీవో వచ్చినా.. ఏ నిర్ణయం తీసుకున్నా.. కేసీఆర్ ఏం మాట్లాడినా.. చివరకు ఏం మాట్లాడకుండా మౌనంగా ఫామ్‌హౌజ్‌లో బంధీ అయినా.. అంతా ఇక్కడి జనం కోసమే.. ఆయనకు తెలియదా ఎప్పుడు ఏం చేయాలో..? అనే విధంగా ప్రచారం చేసుకున్నారు.ఇప్పుడు అచ్చం అక్కడ కూడా అలాగే జరుగుతోంది. మోడీ ఏం చేసినా దేశం కోసం, ధర్మం కోసమే.. ధర్మేంద్ర ప్రధాన్‌పై చర్యలు తీసుకోకున్నా.. విద్యార్థులపై లాఠీలు విరిగినా.. రక్తం నేల కారినా.. ఏం చేసినా మోడీ అన్నీ తెలిసే చేస్తాడు. ఆయన ఏం చేసినా మనం ఆమోదించాలి. జనామోదం లభించాలి. వత్తాసు పలకాలి. మోడీకి అండగా నిలవాలి. నిలబడాలి. దేశ వ్యతిరేక శక్తులపై కలబడాలి. అప్పుడే మనం దేశ భక్తులం. లేదంటే దేశ ద్రోహులం. జాతి విచ్ఛిన్నకారులం. ఉగ్రవాదులం. తెలంగాణలో ప్రతిఫలించిన ఫలితాలు .. దేశ రాజకీయాల్లో కూడా రావడానికి ఎంతో సమయం పట్టేలా లేదు... అని అనుకుంటున్నారు..చరిత్ర తెలిసిన రాజకీయ విశ్లేషకులు..

# కృష్ణవేణి కాలేజీకి డీఐఈఓ అండదండలా...?

(మొదటి పేజీ తరువాయి)

జరిగాయా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశం కావడంతో, సంబంధిత అధికారులు వెంటనే సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు కోరుతున్నారు.

# కేటీఆర్ బర్త్ డే.. దావత్ కావాలంటూ సీఎం రేవంత్ ఫన్నీ కామెంట్

(మొదటి పేజీ తరువాయి)

చెప్పేందుకు కుటుంబసభ్యులు, సన్నిహితులు, పార్టీ నేతలు, ప్రముఖులు సన్నద్ధమయ్యారు. కేటీఆర్ బర్త్ డే వేడుకలపై సీఎం ఫన్నీ ట్వీట్ అయితే కేటీఆర్ బర్త్ డే వేడుకలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫన్నీ ట్వీట్ చేశారు. దావత్ ఇస్తానంటే విష్ చేస్తానని ఆయన పేర్కొన్నారు. అంతేకాదు దావత్ ఇస్తే అందులో ఏం కలుపుతారోనంటూ అనుమానం వ్యక్తం చేశారు. అలాగే బీఆర్ఎస్ ధర్నాలపైనా ఆయన స్పందించారు. శాంతియుతంగా ధర్నాలు చేస్తే ఎలాంటి సమస్యలు ఉండవన్నారు. గత ప్రభుత్వం ధర్నా చౌక్‌ను ఎత్తివేసిందని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పునరుద్ధరించామని రేవంత్ గుర్తు చేశారు. అక్రమ ఆస్తులను కూల్చివేస్తున్న హైడ్రా చర్యలపైనా ఆయన రియాక్ట్ అయ్యారు. హైడ్రా వల్ల కోట్ల విలువైన ఆస్తులను కాపాడాగలిగామని చెప్పారు.



# విద్యార్థుల పక్షాన మేం ఉన్నాం: గాంధీ స్మృతి వద్ద రాహుల్ గాంధీ నిరసన దీక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీలు ఆందోళన చేపట్టారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో గురువారం సాయంత్రం ఢిల్లీలోని తీస్ జనవరి మార్గ్‌లో ఉన్న గాంధీ స్మృతి వద్ద వారు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ వివాదం కారణంగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు, నిరసనల్లో గాయపడిన వారికి సంఘీభావం ప్రకటించారు.అంతకుముందు, రాహుల్ గాంధీ నివాసంలో విపక్ష నేతలు సమావేశమయ్యారు. అనంతరం ప్రియాంక గాంధీ వాద్రాతో సహా పలువురు నేతలు బస్సుల్లో గాంధీ స్మృతికి చేరుకున్నారు. అక్కడ వారు తమ మొబైల్ ఫోన్ల ఫ్లాష్‌లైట్లను వెలిగించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ఒక చేతిలో జాతీయ జెండాను, మరో చేతిలో రాజ్యాంగ ప్రతిని పట్టుకుని కనిపించారు.ఈ నిరసనపై రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా స్పందించారు. న్యాయం, జవాబుదారీతనం కోరుతున్న విద్యార్థులతో ప్రతిపక్షాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. “భారతదేశ విద్యార్థులు ఒంటరి కాదు. విద్యార్థుల పక్షాన నిలబడకుండా మమ్మల్ని ఎవరూ ఆపలేరు” అని పేర్కొన్నారు. నీట్ అక్రమాల తర్వాత ప్రాణాలు తీసుకున్న విద్యార్థులను స్మరించుకుంటూ, ఆందోళనల్లో గాయపడిన వారికి మద్దతుగా ఈ పోరాటం చేస్తున్నామని తెలిపారు.వాస్తవానికి విపక్షాలు ఇండియా గేట్ వరకు ప్రదర్శనగా వెళ్లాలని భావించినా, పోలీసులు అనుమతి నిరాకరించినట్లు సమాచారం. దీంతో రాహుల్ నివాసానికి కిలోమీటరు దూరంలోనే ఉన్న గాంధీ స్మృతి వద్ద నిరసన చేపట్టారు.



మరోవైపు, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న తమ డిమాండ్‌కు కట్టుబడి ఉన్నామని కాంగ్రెస్ ఎంపీ కుమారి సెల్జా స్పష్టం చేశారు. నీట్-యూజీ 2026 పరీక్షలో పేపర్ లీక్, అక్రమాలు జరిగాయన్న ఆరోపణలతో దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువతలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ), విద్యార్థి సంఘాలు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కొన్ని రోజులుగా ఆందోళనలు చేస్తున్నాయి. ఈ నిరసనల నేపథ్యంలో పోలీసులు, విద్యార్థుల మధ్య ఘర్షణలు కూడా చోటుచేసుకున్నాయి. ప్రభుత్వం ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. తాజా విపక్షాల నిరసనతో ఈ అంశంపై రాజకీయ ఒత్తిడి మరింత పెరిగింది.

# ప్రధాని మోదీ హామీ.. గంటల్లోనే కార్యాచరణ.. పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)

గంటల వ్యవధిలోనే ఈ ప్రక్రియను మొదలుపెట్టింది. నీట్ పేపర్ లీకేజీ కేసులో నిందితులను కొత్తగా తీసుకొచ్చిన ‘పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) యాక్ట్-2024’ కింద విచారించనున్నారు.ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చట్టం కింద దోషులుగా తేలిన వారికి గరిష్ఠంగా 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ.10 లక్షల జరిమానా విధించే అవకాశం ఉంది. ఈ కేసుల విచారణ కోసం తొలి దశలో నాలుగు రాష్ట్రాల్లో ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. బాంబే, కలకత్తా, ఢిల్లీ, మధ్యప్రదేశ్ హైకోర్టుల పరిధిలో ఈ ప్రత్యేక కోర్టులు పనిచేయనున్నాయి. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న నాలుగు కేసులను ఈ ఫాస్ట్-ట్రాక్ కోర్టులకు బదిలీ చేయనున్నారు.నీట్ పేపర్ లీక్‌కు సంబంధించి ఈ కొత్త చట్టం కింద ఇప్పటికే నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. వీటిలో రెండు కేసులు బాంబే హైకోర్టు పరిధిలోకి వస్తాయి. ఈ కేసుల విచారణ కోసం ప్రత్యేక ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలను, హైకోర్టులను కేంద్రం అధికారికంగా కోరనుంది. రోజువారీ విచారణ జరిపి, కేసులను త్వరగా పరిష్కరించాలని ఈ అభ్యర్థనలో పేర్కొననుంది.నీట్‌తో పాటు యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ, ఆర్ఆర్‌బీ, ఐబీపీఎస్ వంటి ఇతర పోటీ పరీక్షలు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పేపర్ లీకేజీలు కూడా ఈ కొత్త చట్టం పరిధిలోకి వస్తాయని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. అంతకుముందు ప్రధాని నరేంద్ర మోదీ ‘ఎక్స్’ వేదికగా స్పందిస్తూ.. యువత భవిష్యత్తు, సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. “యువత భవిష్యత్తును దెబ్బతీయాలని ప్రయత్నించే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదు” అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. దోషులకు కఠిన శిక్షలు పడేలా ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై తగ్గేదేలే.. చర్చలకు తావులేదు: సీజేపీ

పరీక్షా పత్రాల లీకేజీల వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని, ఈ డిమాండ్‌పై ఎలాంటి చర్చలకు, రాజీకి తావులేదని ‘కాక్రోచ్ జనతా పార్టీ’ (సీజేపీ) స్పష్టం చేసింది. ప్రభుత్వ ప్రతినిధులు చర్చలు జరపాలనుకుంటే, నిరసన జరుగుతున్న జంతర్ మంతర్ వద్దకే రావాలని స్పష్టం చేసింది. ఈ మేరకు గురువారం సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ డిప్కే మీడియాతో మాట్లాడారు.“ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు మా నిరసన కొనసాగుతుంది. ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదు. అదే సమయంలో, సోనమ్ వాంగ్‌చుక్ గారు తన ప్రాణాలను పణంగా పెట్టడం మాకు ఇష్టం లేదు. దేశానికి ఆయన సేవలు ఎంతో అవసరం కాబట్టి, ఆయన తన ఆమరణ నిరాహార దీక్షను విరమించాలని కోరుతున్నాం” అని డిప్కే విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం గురుగ్రామ్‌లోని మేదాంత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వాంగ్‌చుక్ దీక్ష గురువారం నాటికి 26వ రోజుకు చేరుకుంది.కేంద్ర మంత్రులతో చర్చల విషయంపై డిప్కే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. “కేంద్ర మంత్రి జేపీ నడ్డా నివాసంలో చర్చల పేరుతో మమ్మల్ని ఐదు గంటల పాటు ఎదురుచూసేలా చేశారు. కేవలం 10 నిమిషాలు మాత్రమే మాట్లాడారు. ఇది సమయాన్ని వృథా చేయడమే. ఒకవైపు మమ్మల్ని చర్చలకు పిలుస్తూనే, మరోవైపు విద్యార్థులపై దారుణంగా దాడులు చేయించారు. ఇకపై ప్రభుత్వం ఏమైనా మాట్లాడాలనుకుంటే, తదుపరి సమావేశం జంతర్ మంతర్‌లోనే జరగాలి” అని ఆయన అన్నారు.ఈ ఆందోళనను రాజకీయం చేస్తున్నారన్న నడ్డా వ్యాఖ్యలపై స్పందిస్తూ.. “ఆయనకు రాజకీయాలు అంతగా నచ్చకపోతే, పదవి నుంచి తప్పుకోవచ్చు కదా? ఎన్నికల ర్యాలీలు, ఓట్లు అడిగేది వారు. మేము విద్యార్థులకు న్యాయం చేయాలని మాత్రమే కోరుతున్నాం” అని డిప్కే బదులిచ్చారు.సీజేపీ జాతీయ అధికార ప్రతినిధి అశుతోశ్ రంకా మాట్లాడుతూ.. “ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా మా ప్రధాన డిమాండ్. దానిపై చర్చల్లేవు. వ్యవస్థలో పైనుంచి కింది వరకు అసమర్థులు, అవినీతిపరులు తిష్ట వేయడం వల్లే పేపర్ లీకులు జరుగుతున్నాయి. వీరందరి పైన ధర్మేంద్ర ప్రధాన్ ఉన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు ఈ సమస్యకు పరిష్కారం లభించదు” అని తీవ్రంగా విమర్శించారు. ఈ ఉద్యమం తమ హక్కుల కోసం పోరాడేలా ఓ తరాన్ని ప్రేరేపించిందని, ఇదే తమ అతిపెద్ద విజయమని ఆయన పేర్కొన్నారు.



మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం



# మళ్లీ ఆర్మీ భూముల జోలికి వస్తే సంకెళ్లు వేయండి


### హైడ్రా తీరుపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం

**మన దునియా,హైదరాబాద్: జులై 23**

హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ తీరుపై తెలంగాణ హైకోర్టు మరోసారి అత్యంత తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. సికింద్రాబాద్ లోతుకుంట పరిధిలోని భూముల విచారణ సందర్భంగా ఉన్నత న్యాయస్థానం హైడ్రా అధికారుల వ్యవహారశైలిని తీవ్రంగా తప్పుపట్టింది. లోతుకుంటలోని ఆర్మీ భూముల జోలికి హైడ్రా అధికారులు కానీ, పోలీసులు కానీ వెళ్తే వెంటనే వారిని అదుపులోకి తీసుకోవాలని, అవసరమైతే సంకెళ్లు వేయాలని హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. హైడ్రా అధికారులు ఆర్మీ భూముల్లోకి వస్తే వెంటనే తమ ఆధీనంలోకి తీసుకోవాలని భద్రతా వర్గాలకు, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

**కోర్టుకు వెంటనే సమాచారం ఇవ్వాలి..**

మళ్లీ ఎప్పుడైనా ఆర్మీ భూముల జోలికి హైడ్రా వస్తే, ఆ విషయాన్ని వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని న్యాయస్థానం ఆదేశించింది. లోతుకుంటలోని భూముల విషయంలో జోక్యం చేసుకోవడంపై రెండు రోజుల క్రితమే హైకోర్టు తీవ్ర స్థాయిలో మందలించినప్పటికీ, అధికారుల



వైఖరి మారకపోవడంపై న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థలాలు, చెరువుల పరిరక్షణ పేరుతో ప్రైవేట్, వివాదాస్పద భూముల్లోకి అనుమతి లేని రీతిలో ప్రవేశించడం, కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించడంపై హైకోర్టు క్లాస్ పీకడంతో ఈ వ్యవహారం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా? ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి





### సీపీఎం మంచిర్యాల జిల్లా కమిటీ డిమాండ్

**మన దునియా మంచిర్యాల, జూలై 23:**

దేశంలో నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా సీపీఎం మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం మంచిర్యాల బస్టాండ్ ఆవరణలో నల్లగుడ్డలతో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నీట్ పేపర్ లీకేజీతో దేశ విద్యా వ్యవస్థ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఈ వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, లేకపోతే కేంద్ర ప్రభుత్వం ఆయనను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ వ్యవహారంతో తీవ్ర మనస్తాపానికి గురై సుమారు 20 నుంచి 30 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, ఈ మరణాలకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. అనంతరం రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి మూల శోభన్ మాట్లాడుతూ.. లడఖ్ ప్రాంతంలో నిరాహార దీక్ష చేస్తున్న ప్రముఖ పర్యావరణవేత్త, విద్యావేత్త సోనమ్ వాంగ్‌చుక్ ఉద్యమానికి తమ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి బోడెంకి చందు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ప్రకాష్, అశోక్, పున్నం, జిల్లా కమిటీ సభ్యులు రంజిత్ కుమార్, ధగాం రాజారాం తదితరులు పాల్గొన్నారు.

# 152 పేపర్ లీకులు.. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా?

### 24న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి

**ఖానాపూర్ ఆర్సి మన దునియా జూలై 23**

జన్నారం: గత 12 సంవత్సరాల బీజేపీ పాలనలో దేశవ్యాప్తంగా విద్యా, ఉద్యోగ నియామక పరీక్షలకు సంబంధించిన 152 పేపర్ లీకేజీలు జరిగినప్పటికీ, వాటిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం దారుణమని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల శ్రీకాంత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ అన్నారు. పేపర్ లీకేజీలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని దేశవ్యాప్తంగా శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్న విద్యార్థులపై బీజేపీ, దాని అనుబంధ సంస్థలు, పోలీసుల లాఠీచార్జీలకు పాల్పడటం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. విద్యార్థులపై దాడులు చేయడం, వారి ఆందోళనలను అణచివేయడం ప్రజాస్వామ్య పద్ధతి కాదన్నారు. పేపర్ లీకేజీలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని, దీనిపై విద్యాశాఖ మంత్రి, ప్రధానమంత్రి కనీసం బాధ్యత వహించి స్పందించకపోవడం విచారకరమన్నారు. సమస్యను పరిష్కరించకుండా ప్రతిపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయంటూ ఎదురుదాడి చేయడం సరికాదన్నారు. తల్లిదండ్రులు కూలి పనులు చేసి తమ పిల్లలను చదివిస్తున్నారని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా అనేక మంది విద్యార్థులు హోటళ్లలో, షాపుల్లో, వివిధ పరిశ్రమల్లో పనిచేస్తూనే పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని తెలిపారు. అయితే పరీక్షలపై నమ్మకం లేకుండా పేపర్ లీకేజీలు జరగడంతో విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు రాక, భవిష్యత్తుపై భరోసా లేక అనేక మంది నిరుద్యోగ యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. విద్యార్థులు, యువత, మహిళలు, ప్రజలు వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని విద్య, ఉద్యోగాలు, ఉపాధి కోసం జరిగే న్యాయ పోరాటాల్లో పార్టీలకు అతీతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాల కోసం పోరాడే ఉద్యమాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఆందోళన చేస్తున్న విద్యార్థినుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత బాధాకరమని, మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించడం, దాడులకు పాల్పడటం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్య దేశంలో చోటుచేసుకోవడం సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌లో విద్యార్థులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, తల్లిదండ్రులు, యువత స్వచ్ఛందంగా పాల్గొని బంద్‌ను విజయవంతం చేయాలని గవ్వల శ్రీకాంత్, కోట శివశంకర్ పిలుపునిచ్చారు.



## రేపు తెలంగాణలో విద్యాసంస్థలు బంద్


**మన దునియా,హైదరాబాద్:జులై 23**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 24 శుక్రవారం పలు విద్యాసంస్థల బంద్ కు విద్యార్థి సంఘా లు పిలుపు నిచ్చా యి, నీట్ పేపర్ లీకేజీ దోషులను శిక్షించడం తోపాటు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను రాజీ నామా చేయాలని పలు విద్యార్థి సంఘాల నాయ కులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. 24న జరిగే రాష్ట్ర వ్యాప్త బంద్‌ను ప్రతి ఒక్కరూ విజయ వంతం చేయాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ, పీడీఎస్‌యూ, ఏఐఎఫ్‌డీఎస్, ఏఐఎస్‌బీ, ఏఐపీఎస్‌యూ సంఘాలు బుధ వారం ఒక ప్రకటనలో తెలిపాయి. విద్యా ర్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, సహకరించచాలని కోరాయి. దేశ విద్యావ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిన కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించా లని సంఘాల ప్రతి నిధులు మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్, టి.నాగరాజు, వెంకటస్వామి, పల్లె మురళి డిమాండ్ చేశారు.

## 3,168 ప్రభుత్వ ఉద్యోగాలకు కూటమి సర్కార్ గ్రీన్ సిగ్నల్!

**మన దునియా,అమరావతి:జులై 23**




ఏపీ సీఎం చంద్ర బాబు అధ్యక్షతన గురువారం వెలగపూడి లోని సచివాలయంలో జరిగిన మంత్రివర్గ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ఆమో దముద్ర పడింది, రాష్ట్రంలోని నిరు ద్యోగులకు ఊరుట నిస్తూ.. 3,168 ప్రభుత్వ ఉద్యోగుల భర్తీకి క్యాబినెట్ గురువారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి పచ్చజెండా ఊపిన కేబినెట్, అదేవిధంగా చేనేత కార్మికులకు 'నేతన్న భరోసా' పథకం కింద ఒక్కొక్కరికి రూ.25 వేల ఆర్థిక సాయం అందించేందుకు నిర్ణయం తీసుకుంది. అలాగే బాపట్లలో వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు, గోదావరి పుష్కరాల భద్రతా ఏర్పాట్ల కోసం రూ.50 కోట్లు మంజూరు, ఏపీ మార్క్‌ఫెడ్‌కు సెంట్రల్ బ్యాంక్ నుంచి లభించే రూ.300 కోట్ల రుణానికి రాష్ట్ర ప్రభుత్వ గ్యారెంటీ ఇవ్వడానికీ కేబినెట్ ఆమోదం తెలిపింది.

## పశువుల సంతను తలపిస్తున్న మంథని అంబేద్కర్ చౌక్

**మన దునియా,పెద్దపల్లి జిల్లా:జులై 23**



పశువులను రోడ్లపై యథేచ్ఛగా వదిలివే స్తుండడంతో వాహన దారులు ప్రమాదాల బారిన పడుతున్నా రు. పశువుల యజ మానులు వాటిని పట్టించుకోక పోవడం తో రాత్రివేళల్లో సైతం రోడ్లపైనే సేదతీరుతు న్నాయి. దీంతో పగటి పూటతో పాటు... రాత్రి వేళల్లో ప్రయాణం సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెద్దపల్లి జిల్లా మంథని మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా, తో పాటు, బస్టాండు ప్రాంతంలో నిత్యం పశువులు రోడ్లపైనే సంచరించడం వల్ల పశువుల సంతను తలపిస్తుంది, దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై యధాత్చం గా పశువులు ప్రధాన రోడ్లపై తిరుగుతున్న మున్సిపల్ అధికారు లు ఏ మాత్రం పట్టిం చుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తు న్నారు. వాటి వల్ల స్థానికులకు వాహనదారులకు ప్రజలకు ప్రాణసంక టంగా మారుతోంది. ఒక్కొక్కసారి ద్విచక్ర వాహనదారులు వాటిని తప్పించే ప్రయత్నంలో ప్రమాదాల బారిన పడి ఆసుత్రులపాల వుతున్నారు. కొన్ని సందర్భాల్లో రహదారిపై పశువులు పోట్లాడుకుంటూ.. పక్క నుంచి వెళ్లే వాహదారులపై పడుతుండడంతో ప్రమాదాలు జరుగు తున్నాయి. ఇప్పటికైనా మునిసిపల్ అధి కారులు స్పందించి వెంటనే పశువుల యజమానులకు నోటీసులు జారీ చేసి తగు చర్యలు తీసుకో వాలని స్థానికులు కోరుతున్నారు.

## తుపాకితో కాల్చుకుని కానిస్టేబుల్ మృతి

**మన దునియా,హైదరాబాద్:జులై 23**

నగరంలో కానిస్టేబుల్ ఆత్మహత్య తీవ్ర కలకలం రేపుతుంది తెలంగాణ రాష్ట్ర డిజీపీ కార్యాలయం లో కానిస్టేబుల్ స్వామి, తన సర్వీస్ తుపాకితో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అందిన సమాచారం ప్రకారం.. గురువారం తెల్లవారు జామున సుమారు ఉదయం 5:30 గంటల సమయంలో డీజీపీ కార్యాలయం లోని వాష్‌రూమ్‌కు వెళ్లిన కానిస్టేబుల్ స్వామి తన సర్వీస్ రివాల్వర్ తో కాల్చు కుని బలవన్మరణా నికి పాల్పడ్డారు. కాల్పుల శబ్దం విన్న సహచర పోలీసులు అక్కడికి చేరుకుని చూడగా, ఆయన అప్పటికే మృతి చెందినట్లు సమాచా రం. ఘటన స్థలంలో పోలీసులు నిర్వహిం చిన పరిశీలనలో ఒక సూసైడ్ నోట్ లభ్యమైంది. ఆ నోట్‌లో తన భా ర్య, పిల్లలను ఎవరూ తప్పు పట్టవద్దని, వారు చాలా మంచి వారని స్వామి పేర్కొ న్నారు.



అంతేకాకుం డా, నేను చనిపోయి దయ్యం అయినా కూడా నా భార్య, పిల్లలను చూసుకుం టాను అంటూ భావో ద్వేగ పూరితంగా రాశారు. ఘటనపై సమాచారం అందుకున్న ఉన్నతాధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిం చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కానిస్టేబుల్ స్వామి ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. వ్యక్తిగత, కుటుంబ లేదా ఉద్యోగ సంబంధిత కారణాలేమైనా ఉన్నాయా అనే కోణంలో విచారణ కొనసాగిస్తున్నారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## జిఎంఎన్ రాధాకృష్ణ నీ మర్యాద పూర్వకంగా కలిసిన బి కళారామాన్

**సింగరేణి కార్మికులకు బ్యాంకు సేవలు అందుబాటులో ఉండాలి**

**మన దునియా, జులై 23,మంచిర్యాల జిల్లా**



మందమర్రి ఏరియా జీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్‌బీఐ యాపల్ బ్రాంచ్ నూతన మేనేజర్ బి.కల రామన్ మందమర్రి ఏరియాలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బి ఐ) యాపల్ శాఖ నూతన బ్రాంచ్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన బి. కళారామన్ గురువారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ (జీఎం) ఎన్. రాధాకృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం కార్యాలయంలో జీఎం రాధాకృష్ణ కి బి. కళారామన్ పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు.?అనంతరం జీఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ సింగరేణి సంస్థకు, మందమర్రి ఏరియాలోని యాపల్ ఎస్‌బీఐ శాఖకు ఎన్నో సంవత్సరాలుగా ఎంతో విడదీయరాని అవినాభావ సంబంధం ఉందన్నారు. కార్పొరేట్ స్థాయి నుంచి బ్యాంకు యాజమాన్యంతో ఉన్న మంచి అనుబంధం వల్ల కార్మికులకు మెరుగైన సేవలందుతున్నాయని తెలిపారు. ఇదే స్నేహపూర్వక వాతావరణం, సుహృద్భావ సంబంధాలు ముమ్ముందు కూడా ఇలాగే కొనసాగాలని, సంస్థకు సింగరేణి కార్మికులకు బ్యాంకు సేవలు నిరంతరం అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## సీజేపీ నిరసనలపై దాఖలైన పిటిషన్ స్వీకరణ

**రేపే విచారణ జరపనున్న ఢిల్లీ హైకోర్టు**

**మన దునియా,న్యూఢిల్లీ:జూలై 23**




కాక్రోచ్ పార్టీ చేపడుతున్న నిరసన ప్రదర్శనలపై దాఖలైన పిల్‌పై రేపు విచారించేందుకు ఢిల్లీ హైకోర్టు అంగీకరించింది. ఈ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీకె.ఉపాధ్యాయ, జస్టిస్ తేజస్ కరియాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఎదుట పిటిషనర్ తరఫు న్యాయవాది బరున్ కుమార్ సిన్హా ఇవాళ ప్రస్తావించారు.విద్యార్థి ఉద్యమం పేరుతో ఈ నిరసన కార్యక్రమాలు సాగుతున్నాయని, దీంతో స్థానిక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి, ఇబ్బందులకు గురవుతున్నారని పిటిషనర్ తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తక్షణమే విచారణ జరిపి తగిన ఉత్తర్వులు జారీ చేయాలని అభ్యర్థించారు. పిటిషనర్ తరఫు న్యాయవాది తెలిపిన అంశాలను, అత్యవసర విచారణ అభ్యర్థనను పరిశీలించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీకే ఉపాధ్యాయ స్పందిస్తూ ఈ పిటిషన్‌పై రేపు విచారణ చేపడతామని వెల్లడించారు.

## రోడ్డుపై ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేస్తే వాహనం సీజ్

**జరిమానాతో పాటు 10 ఏళ్ల జైలు శిక్ష**

**అక్రమ పార్కింగ్ ప్రమాదం, నేరం**

**సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవు: ఎస్పీ నరసింహ**

**మన దునియా,సూర్యాపేట:జులై 23**




రహదారులపై ఇష్టారాజ్యంగా, అక్రమంగా వాహనాలను పార్కింగ్ చేసే వారిపై కఠిన చర్యలులి తీసుకుంటామని సూర్యాపేట జిల్లా పోలీస్ ఎస్పీ నరసింహ ఐపీఎస్ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేస్తామని, జరిమానాలు తప్పవు అని స్పష్టం చేశారు.గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ మాట్లాడుతూ, రహదారులపై ఎక్కడపడితే అక్కడ, నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నిలపడం వల్ల తీవ్రమైన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపడం వల్ల రోడ్డు పై వెళ్లే ఇతర వాహనదారులు గమనించక ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. రోడ్డుపై అక్రమ పార్కింగ్ చేయడం వల్ల ప్రమాదం జరిగి ఎవరైనా మరణిస్తే లేదా గాయపడితే, దానికి కారణమైన వాహనదారులకు నూతన చట్టాల ప్రకారం 10 సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు భారీ జరిమానా కూడా తప్పదని స్పష్టం చేశారు.ప్రతి వాహనదారుడు సామాజిక బాధ్యతగా మెలగాలని, రోడ్డు భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించాలని కోరారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా పోలీసులు చేపట్టే తనిఖీలకు, చర్యలకు ప్రజలు, వాహనదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# అత్యవసరం గా అభివృద్ధి కి తోడ్పాడాలి

**మన దునియా, జులై 23,మంచిర్యాల జిల్లా**



చెన్నూర్ ఇంచార్జి బి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక సమస్యలపై మంత్రి ని కోరుతూ మందమర్రి ప్రాంతంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసినటువంటి నిధులు విడుదల చేసిన రూపంలో సమీకృత మార్కెట్ యార్డు 11 కోట్లు , కెసిఆర్ పార్క్ 2 కోట్ల నిధులు మంజూరుచేసారు మరియు స్మశాన వాటికలు అసంపూర్తిగా ఉండడంతో. మందమర్రి సింగరేణి హై స్కూల్ వెనకాల గల స్మశాన వాటిక యాపల్ ప్రాంతంలో స్మశాన వాటిక అర్ధంతంగా నిలిచిపోవడంతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు ప్రజాధనం వృధా అవుతున్నావి అందుకు మందమరి పట్టణ ప్రజలు చాలా ఇబ్బందులకు గురిగాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అదేవిధంగా చినుకుపడితే కరెంటు కష్టాలు తప్పడం లేదు మున్సిపల్ ఎన్నికలు జరగకపోవడంతో పాలన వ్యవస్థ లేక రోడ్లు డ్రైనేజీలు స్ట్రీట్ లైట్లు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా మిషన్ భగీరథ నీరు ఫిల్టర్ చేయక వర్షం మీరు ఎలా అయితే వస్తుందో అదే విధంగా ఇళ్లల్లోకి నీరు రావడంతో ప్రజలు స్నానం చేయడానికి కూడా ఆ నీరు పనిచేయడం లేదని ప్రజలు ఇబ్బంది పడుతున్నారు తెలుగు పట్టణ అధ్యక్షులు వాసాల సంపత్ అన్నారు .కావున మంత్రి అన్నిటిపై అత్యవసరంగాదృష్టి పెట్టి మందమర్రి అభివృద్ధికి తోడ్పలగలరని తెలుగుదేశం పార్టీ నుంచి కోరుతున్నాం . ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు. వాసాల సంపత్, మహిళా అధ్యక్షురాలు జూపాక సంధ్య, రాష్ట్ర మహిళా నాయకురాలు ఎండి షరీఫ్, మండల నాయకురాలు మేకల సుగుణ, మున్సిపల్ ఇంచార్జి కోడి కవిత సీనియర్ నాయకులు కరిడి తిరుపతి, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, రాజేష్,చోటు, ప్రశాంత్, రమా, అహల్య, కళావతి, పుష్ప, స్వప్న, జ్యోతి, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న జైల్ భరోను జయప్రదం చేయాలి

- **మంచిర్యాల జిల్లా సదస్సులో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి పిలుపు**

**మన దునియా మంచిర్యాల: జులై 23:**




క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ఆదివాసీ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ఆగస్టు 10న నిర్వహించే జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి పిలుపునిచ్చారు. మంచిర్యాల పట్టణంలోని పూలే భవన్‌లో సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఆదివాసీ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై గురువారం జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ.. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనం నిర్ణయించకుండా, పని గంటలను పెంచి, ఉద్యోగ భద్రతను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి సామాజిక భద్రతా పథకాలను ప్రైవేటు బీమా సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. లేబర్ కోడ్లు కార్మికుల మెడకు ఉరితాళ్లుగా మారుతున్నాయని విమర్శించారు.వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పైళ్ల ఆశయ్య మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని అన్నారు. విదేశీ వాణిజ్య ఒప్పందాలు, దిగుమతుల కారణంగా దేశీయ వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పడిపోతున్నాయని పేర్కొన్నారు. పత్తి దిగుమతులను ప్రోత్సహించడం వల్ల దేశంలో పత్తి ధరలు తగ్గిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి మూడ్ శోభన్ నాయక్ మాట్లాడుతూ.. వామపక్షాల పోరాట ఫలితంగా ఏర్పడిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాల్సిన సమయంలో కేంద్రం తన బాధ్యత నుంచి తప్పుకొని రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారాన్ని మోపుతోందని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకునేందుకు సమైక్య పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.విద్యుత్ రంగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న మార్పులు భవిష్యత్తులో విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు దారితీసే ప్రమాదం ఉందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్లు, ముందస్తు చెల్లింపుల విధానం ద్వారా రైతులు, పేదలపై భారాలు మోపే ప్రయత్నాలను అడ్డుకోవాలని అన్నారు. విద్యుత్ రంగ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఆగస్టు 10న నిర్వహించే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు గోమాస ప్రకాష్, జిల్లా సహాయ కార్యదర్శులు సాంబారి వెంకటస్వామి, దాగం రాజారాం, జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మణ్, రఫియా, దేవదాస్, రవి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బోడేంకి చందు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కనికరపు అశోక్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ శ్రీకాంత్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్కే మోహన్, బ్రహ్మయ్య, సవిత, జయ, మదునమ్మ, సరిత, రబియా, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ‘చాగంటి రాక .. ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి: ఎమ్మెల్యే డా.. భూపతి రెడ్డి

**భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలి నగర పాలక సంస్థ అధికారులకు సూచన**

**ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలి**

**చాగంటి రాక సందర్భంగా ఎమ్మెల్యే కీలక సూచనలు**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**



నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ పరిధిలోని భూమారెడ్డి కన్వెన్షన్, బోర్గాంలో ఇందూరు గోసేవ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన నిర్వహించనున్న “గోమాత వైభవం” ఆధ్యాత్మిక కార్యక్రమానికి విచ్చేస్తున్న ప్రముఖ ప్రవచన చక్రవర్తి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నట్లు తెలిపిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. . భూపతి రెడ్డి.. కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత విభాగాల అధికారులకు విస్తృత సూచనలు చేశారు.ఈ సందర్భంగా గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఎమ్మెల్యే మాట్లాడుతూ,. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలను వినేందుకు జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, ముఖ్యంగా మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు.అదేవిధంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పార్కింగ్, వైద్య సదుపాయాలు, పరిశుభ్రత వంటి మౌలిక వసతులను సమకూర్చాలని సూచించారు.ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని వాహనాల రాకపోకలకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని నగర పోలీసు కమిషనర్‌కు సూచించినట్లు తెలిపారు.ప్రజలు, భక్తులు అందరూ పోలీసు, నిర్వాహకుల సూచనలను పాటిస్తూ క్రమశిక్షణతో కార్యక్రమానికి హాజరై బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఆధ్యాత్మిక ప్రవచనాలను ఆస్వాదించి, “గోమాత వైభవం” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పిలుపునిచ్చారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
జులై । శుక్రవారం । 24 । 2026



# ప్రాణాపాయ స్థితిలో ఉన్న రెండు రోజుల నవజాత శిశువును కాపాడిన వైద్యులు





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా: ) జూలై 23:**

జన్మించిన రెండు రోజులకే ప్రాణాపాయ స్థితికి చేరుకున్న బరువు తక్కువ నవజాత మగ శిశువుకు అత్యాధునిక వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడిన ఘటన నిజామాబాద్‌లోని శ్రీ మహాలక్ష్మి చిల్డ్రన్స్ హాస్పిటల్లో చోటుచేసుకుంది. ఆసుపత్రి వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగజ్యోతి--ప్రశాంత్ దంపతులకు జన్మించిన శిశువు రక్తంలో తీవ్రమైన ఇన్ఫెక్షన్ (సెప్సిస్), న్యుమోనియా, శ్వాస సంబంధిత సమస్యలతో పాటు అత్యంత విషమ పరిస్థితిలో ఆసుపత్రికి తరలించారు. శిశువు పల్స్ 30 శాతానికి పడిపోవడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. దీంతో డా. జి. హరి కుమార్ ఆధ్వర్యంలోని నియోనటల్, పిల్లల వైద్య నిపుణుల బృందం వెంటనే చికిత్స ప్రారంభించింది. ఎన్ఐసీయూ (చీ×జఖ)లో వెంటిలేటర్ సహాయంతో పాటు అవసరమైన అత్యవసర వైద్య సేవలు అందించి శిశువును ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడేలా చేశారు. ప్రస్తుతం శిశువు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండగా, వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతున్నట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.

# ఇసుక వాగు దగ్గర డ్రైవర్సన్ వంతెనపూర్తి వాహనాలరాకపోకలు పునరుద్ధరణ






**మన దునియా, వాజేడు, జూలై 23**

ములుగు జిల్లా వాజేడు మండలం చికుపల్లి పెద్ద గొల్లగూడెం మధ్య 163 జాతీయ రహదారిపై తాత్కాలిక వంతెన కొట్టుకపోవడంతో మూడు రోజుల పాటు రవాణా వ్యవస్థ స్పందించింది మళ్లీ కొత్తగా తాత్కాలిక వంతెన నిర్మించి దానిపై రవాణా వ్యవస్థను పునరుద్ధరించారు ఈ జాతీయ రహదారి పైన 25 గ్రామాలు ప్రజలు సౌకర్యాలుతో అనుబంధం కలిగి ఉంది ఇవి గాక ఛత్తీస్గడ్ మధ్యప్రదేశ్ మహారాష్ట్ర భూపాలపట్నం ఇతర రాష్ట్రాలకు కూడా ఈ జాతీయ రహదారి ప్రధాన రహదారిగా నిలిచిపోయింది అందువలన మూడు రోజుల నుంచి ఇసుక వాగు బ్రిడ్జి నుండి భారీ వాహనాలు చీకుపల్లి బ్రిడ్జి వరకు వాహనాలు నిలిచిపోవడం జరిగింది మళ్లీ తాత్కాలిక వంతెన వేసి వాహనాలు పునర్దురించడం జరిగింది

# గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ కార్యక్రమం




**మన దునియా వాజేడు జూలై 23**

వాజేడు మండలంలోని ఎనిమిది గ్రామపంచాయతీలు హాజరు అయినవి (చీకుపల్లి గుమ్మడిదొడ్డి దూలపురం కొంగల మురుమూరు ఎడ్జెర్లపల్లి పూసూరు నాగారం) సంబంధించిన వార్డు సభ్యులు మరియు ఎంపీడబ్ల్యూ సిబ్బంది గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం అయినది ఇట్టి కార్యక్రమానికి శ్రీయుత డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీ జల శ్రీధర్ రావు ములుగు ముఖ్యఅతిథిగా హాజరైనారు మూడు సంవత్సరాల అభివృద్ధి ప్రణాళికలు తో పాటు విలేజ్ ప్రొఫైల్ తయారు చేయగా అదేవిధంగా పై సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం ఇంటి వద్దనే నాలుగు రకాల చెత్తను వేరు చేసే కార్యక్రమం పై అవగాహన కల్పించడం జరిగింది ప్రతి ఇంటికి ఇప్పుడు గుంత ప్రతి రైతుకు పంట కుంట ప్రతి ఊరికి ఊటకుండా కార్యక్రమం పై అవగాహన కల్పించడం జరిగింది




## శాంతిభద్రతలపై ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ధ్వజం

- వరుస నేరాలతో ప్రజల్లో భయాందోళన
- పోలీసు వ్యవస్థ విఫలమైందని ఆరోపణ




**మన దునియా హుజురాబాద్ నియోజకవర్గం**

కరీంనగర్ జిల్లాలో, ముఖ్యంగా హుజూరాబాద్ నియోజకవర్గంలో వరుసగా చోటుచేసుకుంటున్న హత్యలు, దోపిడీలు, చోరీలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. జిల్లా పోలీసు వ్యవస్థ నేరాలను అరికట్టడంలో విఫలమైందని విమర్శించారు. కరీంనగర్ భగత్‌నగర్‌లో జరిగిన భారీ దోపిడీతో పాటు పీఎంజే జ్యువెలరీ దోపిడీ, హుజూరాబాద్‌లో మహిళ హత్య, వరుస చోరీలు, అలుగునూరు వద్ద న్యాయవాదిపై హత్యాయత్నం వంటి ఘటనలు శాంతిభద్రతల పరిస్థితికి అద్దం పడుతున్నాయని పేర్కొన్నారు. సంచలన కేసుల్లో ప్రధాన నిందితులను ఇప్పటికీ అరెస్టు చేయకపోవడంపై ప్రశ్నించారు. నేరాలను అరికట్టడంలో విఫలమవుతున్నారా? లేక ఘటనల అనంతరం మీడియా సమావేశాలకే పరిమితమవుతున్నారా? అంటూ పోలీసు ఉన్నతాధికారులను నిలదీశారు. హుజూరాబాద్ ప్రజల ప్రాణ, ఆస్తులకు భద్రత కల్పించడంతో పాటు పెండింగ్ కేసులను త్వరితగతిన ఛేదించాలని డిమాండ్ చేశారు.

## విజిబుల్ పోలీసింగ్‌తో శాంతి భద్రతలు బలోపేతం

**ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**




కామారెడ్డి జిల్లా,విజిబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ ద్వారా శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయాలని ఎస్పీ రాజేష్ చంద్ర అధికారులను ఆదేశించారు. జిల్లాలో కామారెడ్డి వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం ఆయన తాడ్వాయి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి సిబ్బంది పనితీరును సమీక్షించారు.

**స్టేషన్‌లో పరిశీలన**

పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం యూనిఫాం టర్నౌట్‌ను పరిశీలించి స్టేషన్ రిసెప్షన్, లాకప్, బ్యారెక్స్, టెక్నికల్ రూమ్, రికార్డులు, కేసుల దర్యాప్తు, సీజ్ వాహనాలు, క్రైమ్ హాట్‌స్పాట్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ కేసులు, కోర్టు కేసుల పురోగతిపై ఆరా తీసి పలు సూచనలు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుతో మర్యాదగా వ్యవహరించి సమస్యను పూర్తిగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో పోలీసులపై విశ్వాసం, భరోసా పెరిగేలా పనిచేయాలని సూచించారు. పాత నేరస్తులు, అనుమానితుల కదలికలపై నిఘా ఉంచి ముందస్తు నేర నివారణ చర్యలు చేపట్టాలని, ప్రతి పిటిషన్‌ను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి సీసీఎన్టీఎస్ వ్యవస్థను సమర్థంగా వినియోగించాలని తెలిపారు.

**మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ**

మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలనపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రధాన రహదారులపై ప్రమాద హాట్‌స్పాట్లను గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, డ్రంకన్? డ్రైవ్, గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. రాబోయే గణేష్ ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని శాంతిభద్రతలు, ట్రాఫిక్ నిర్వహణ, మండపాల వద్ద భద్రత, కమిటీలతో సమన్వయంతో కూడిన సమగ్ర కార్యాచరణ ప్రణాళికను ముందుగానే రూపొందించి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రావు, సదాశివనగర్ సీఐ సంతోష్ కుమార్, ఎస్సై నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుజరాత్ అతలాకుతలం

**మన దునియా గుజరాత్:జులై 23**

గుజరాత్‌లో గురువారం ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు రాష్ట్రా న్ని అతలాకుతలం చేస్తున్నాయి. ముఖ్యంగా దక్షిణ గుజరాత్‌లోని వల్సాద్, నవసారి, సూరత్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవడంతో వరదలాంటి పరిస్థితులు నెలకొన్నాయి. పలు ప్రాంతాలు పూర్తిగా నీటమునిగి పోయాయి. పరిస్థితి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేయగా, రాష్ట్ర ప్రభుత్వం అత్యవసర సహాయక చర్యలను వేగవంతం చేసింది. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహిం చి, ప్రభావిత జిల్లాల్లో సహాయక, పునరా వాస చర్యలను ముమ్మరం చేయా లని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర మంత్రి హర్ష్ సంఘ్వి, గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి నరేష్ పటేల్‌తో పాటు కార్యదర్శులు రమ్య మోహన్, అలోక్ పాండేలు వెంటనే సూరత్, వల్సాద్, నవసారి జిల్లాలకు చేరుకుని పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. రెడ్ అలర్ట్ ప్రకటించిన జిల్లాల్లో ఇన్‌చార్జ్ కార్యదర్శు లు అక్కడే ఉండి స్థానిక యంత్రాంగం తో సమన్వయం చేసుకోవాలని ప్రభు త్వం సూచించింది. ప్రజలు అత్యవసర పరిస్థితులు మినహా ఇళ్ల నుంచి బయట కు రావద్దని, నీరు నిలిచిన ప్రాంతాలకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండా లని అధికారులు హెచ్చరించారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## పుట్ట మధు గతం మర్చిపోయి మాట్లాడుతున్నావ్ మీకు రాజకీయ భిక్ష పెట్టిందే దుద్దిళ్ల వంశం!

**మన దునియా,మంథని:జులై 23**



నిరు పేదల కోసం నిత్యం తప్పించే తెలంగాణ రాష్ట్రఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,ను విమర్శిస్తే ఊరుకునేది లేదని మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, శశి భూషణ్ కాచే, సెగ్గం రాజేశం, అన్నారు. వారు గురువారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో వారు మాట్లాడు తూ.. మంత్రి శ్రీధర్ బాబుపై పుట్ట మధు, అనుచిత వ్యాఖ్యల ను ఖండించారు. మంథని నియోజక వర్గ ప్రజలు ఆదరించ డం వల్లనే శ్రీధర్బా బు, ఐదుసార్లు ఎమ్మెల్యే గా గెలిచి రాష్ట్ర ప్రభుత్వంలో కీలక మంత్రిగా వ్యవహరిస్తున్నారని, అన్నారు.శ్రీనుబాబు ప్రతి గ్రామంలో ప్రజల కు సేవ చేయడంతో పాటు వారికి ఏ సమస్య వచ్చినా వెంట నిలబడుతు న్నాడన్నారు. పుట్ట మధు నీకు రాజకీయ బిక్ష పెట్టిందే శ్రీధర్ బాబు తండ్రిగారైన శ్రీపాద రావు, అనే విషయం మరిచి పోవద్దన్నారు. తప్పిదారి పోయి ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచిన కర్మానికి నువ్వు గతం మర్చి పోయి మాట్లాడుతు న్నావ్ అన్నారు. పోలీస్ స్టేషన్లకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయము అని బోర్డులు పెడతావా? పోలీసులు చూస్తూ ఊరుకుంటారా? మంథనిలో జరిగే అభివృద్ధిని చూసి ఓర్వలేకనే పుట్ట మధు,ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నా డని మండిపడ్డారు. అధికారుల వద్ద కాంట్రాక్టర్ల వద్ద కమిషన్లు తిన్నోడివి నీకు అభివృద్ధి ఎలా కనబడుతుంది, ఇప్పుడు కమిషన్లు రాకపోవడంతో కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నావు. పెట్టెం రామయ్య నడి రోడ్డుపై హత్యలు చేయమని చెప్పాడా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా పుట్ట మధు నువ్వు అధి కారులను భయపెట్టే బుద్ధి మానుకోవాలని వారు హితువు పలికారు. మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు,లను మా కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలను నోటికొచ్చి నట్టు మాట్లాడితే ఊరుకునేదే లేదని వారు హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ‘భోగాపురం ఎయిర్పోర్టు’కు బెస్ట్ స్లోగన్ చేస్తే లక్ష బహుమతి: ప్రభుత్వం ఆఫర్

**మన దునియా,విజయనగరం:జులై 23**



భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీ ప్రభుత్వం వినూత్న పోటీ నిర్వహిస్తోంది. విమానాశ్రయ ప్రత్యేకత, ఉత్తరాంధ్ర అభివృద్ధి ప్రతిబింబించేలా తెలుగులో ఆకట్టుకునే స్లోగన్ రూపొందించిన వారికి రూ.1 లక్ష నగదు బహుమతి అందజేయనున్నట్లు విజయనగరం జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. 6వ తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుతున్న విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనవచ్చు. స్లోగన్ను పేరు, చదువు, చిరునామా, మొబైల్ నంబర్తో కలిసి ఈ నెల 25 సాయంత్రం 5 గంటల లోపు airportslogan@gmail.com కు పంపాలి. లేదా 9440749687 వాట్సాప్ నంబర్ కు పంపాలి.

## సిపిఐఎం,బిజెపి: పార్లమెంట్ గేటు వద్ద ఎంపీల ప్రత్యక్ష ఘర్షణ

**మన దునియా,న్యూఢిల్లీ:జులై 23**



నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం దేశ రాజధానిని, పార్లమెంట్ పరిసరాలను తీవ్రంగా ఉడేక్కిస్తోంది. గురువారం పార్లమెంట్ కాంప్లెక్స్లోని ‘మకర్ ద్వార్’ వద్ద విపక్ష ‘ఇండియా’ కూటమి, అధికార ‘ఎన్డీఏ’ కూటమీ ఎంపీలు ముఖాముఖీ నిరసనలకు దిగడంతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మకర్ ద్వార్ వద్ద కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. ఇదే సమయంలో విపక్షాల వైఖరిని నిరసిస్తూ ఎన్డీఏ ఎంపీలు కూడా ఎదురెదురుగా నిరసనకు దిగారు. ఈ క్రమంలో సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్ చేతిలో ఉన్న ప్లకార్డు బీజేపీ ఎంపీ అరుణ్ సింగ్ బలవంతంగా లాక్కునేందుకు ప్రయత్నించడంతో ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది.పరిస్థితి చేయిదాటిపోయేలా కనిపించడంతో వెంటనే రంగంలోకి దిగిన పార్లమెంట్ సెక్యూరిటీ సిబ్బంది ‘హ్యూమన్ చైన్’ (మానవ హారం)గా ఏర్పడి ఇరువర్గాల ఎంపీలను అడ్డుకున్నారు. దీంతో అక్కడ భారీగా భద్రతను పెంచారు. బయట నిరసనల సెగ లోపల సభలపైనా తీవ్ర ప్రభావం చూపింది. సభ ప్రారంభం కాగానే విపక్ష ఎంపీలు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు పట్టుబడుతూ స్పీకర్ పోడియం వద్దకు దూసుకెళ్లి నినాదాలు చేశారు. విపక్షాల ఆందోళనలు, భీకర నినాదాల మధ్య సభను నిర్వహించడం సాధ్యం కాకపోవడంతో స్పీకర్ ఉభయ సభలను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. నీట్ వ్యవహారంపై సమగ్ర చర్చకు ప్రతిపక్షాలు పట్టుబడుతుండటంతో పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఉత్కంఠ కొనసాగుతోంది.

# బీజేపీ, కాంగ్రెస్ కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం.. మున్సిపల్ సమావేశంలో రసాభాస





**ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**



కామారెడ్డి జిల్లా కామారెడ్డి, మున్సిపాలిటీ జనరల్ బాడీ సమావేశం గురువారం రసాభాసగా మారింది. ఎజెండాలోని అంశాలపై బీజేపీ కౌన్సిలర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో సభలో వాగ్వాదం చోటుచేసుకుంది.అవసరమైన అంశాలను పక్కన పెట్టి అవసరం లేని బిల్లులను ఎజెండాలో చేర్చారని బీజేపీ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి వార్డుకు రూ.5 లక్షలు కేటాయించిన నిర్ణయాన్ని మాత్రం వారు స్వాగతించారు. అదే సమయంలో మున్సిపల్ నిధులు దుర్వినియోగం కానివ్వబోమంటూ పోడియం ముందు బైఠాయించి నిరసనకు దిగారు. ఈ క్రమంలో బీజేపీ, కాంగ్రెస్ కౌన్సిలర్ల మధ్య మాటల యుద్ధం తీవ్రమైంది. పరిస్థితి అదుపు తప్పడంతో కమిషనర్ సమావేశాన్ని 15 నిమిషాల పాటు వాయిదా వేశారు. విరామం అనంతరం తిరిగి ప్రారంభమైన సమావేశానికి బీజేపీ కౌన్సిలర్లు హాజరుకాలేదు. దీంతో సాయంత్రం సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ ప్రకటించారు.

**కామారెడ్డి మున్సిపల్, ప్రజా సమస్యలు గాలికి..**

కామారెడ్డి పట్టణ ప్రజల సమస్యలు గాలికి వదిలి బిల్లులు తెచ్చారని బీజేపీ కౌన్సిలర్లు ఆరోపించారు. మున్సిపల్ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సమావేశానికి కొన్ని రోజుల ముందు అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో సమావేశం ఏర్పాటు చేశామని, అందులో ఛైర్?పర్సన్?, వైస్ ఛైర్?పర్సన్? సమక్షంలో శానిటేషన్, రోడ్డు మరమ్మతులు, డ్రైనేజీ పనులు తప్ప మరే ఇతర బిల్లుల అంశాలు ఎజెండాలో ఉండకూడదని అందరి సమక్షంలో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అయితే ఆ నిర్ణయాన్ని పక్కనపెట్టి ప్రజా సమస్యలను గాలికి వదిలి మళ్లీ అన్ని బిల్లులను ఎజెండాలో చేర్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సమావేశంలో శానిటేషన్, చెత్త ట్రాక్టర్ల గురించి చర్చించాలని పట్టుబట్టామని చెప్పారు.

**కామారెడ్డి, బీజేపీ తీరుపై ఛైర్పర్సన్ ఆగ్రహం**

తాను ఒక మహిళా ఛైర్పర్సన్ అని కూడా చూడకుండా బీజేపీ కౌన్సిలర్లు పోడియం ముట్టడి చేయడం సరికాదని ఇప్ప ఉమారాణి అన్నారు. సమావేశం అనంతరం కౌన్సిలర్లతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు.కామారెడ్డి పట్టణాభివృద్ధిని పట్టించుకోకుండా సర్వసభ్య సమావేశంలో దౌర్జన్యానికి దిగడమే బీజేపీ కౌన్సిలర్ల ధ్యేయమని విమర్శించారు. పట్టణ ప్రగతిని ధ్యేయంగా పెట్టుకుని పార్టీలకు అతీతంగా కామారెడ్డిలోని 49 వార్డులకు నిధులు కేటాయిస్తూ 35 అంశాలతో ప్రజానుకూల ఎజెండాను రూపొందించామని తెలిపారు. కానీ ఎజెండా ప్రారంభం కాకముందే బీజేపీ కౌన్సిలర్లు గాలి మాటలు మాట్లాడుతూ, ఎజెండా ప్రతులను చించివేసి, మైకులను విసిరేస్తూ తీవ్ర హంగామా సృష్టించారని ఆరోపించారు. ప్రజల కోసం పనిచేస్తాం అని చెప్పుకునే బీజేపీ నాయకులు ప్రతి సమావేశాన్ని కావాలనే రసాభాస చేస్తూ అభివృద్ధికి మోకాలడ్డుతున్నారని ఆరోపించారు.

# నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలపై పోలీసుల ప్రత్యేక తనిఖీలు






**పస్రా ఎస్సై తాజుద్దీన్**

**మన దునియా ములుగు జిల్లా,పస్రా:జులై 23**

ములుగు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోనీ చల్వాయి గ్రామంలోని పలు కిరాణా దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై తాజుద్దీన్ తెలిపారు.ఈ సందర్భంగా డాగ్ స్క్వాడ్ బృందంతో కలిసి కిరాణా దుకాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. యువత ఆరోగ్యానికి హానికరమైన గంజాయి, మాదకద్రవ్యాలు, నిషేధిత పొగాకు ఉత్పత్తులు, గుట్కా తదితర నిషేధిత వస్తువుల విక్రయాలు జరుగుతున్నాయా అనే అంశంపై ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు.దుకాణదారులకు ఎస్సై తాజుద్దీన్ అవగాహన కల్పిస్తూ, ఎట్టి పరిస్థితుల్లోనూ నిషేధిత మత్తు పదార్థాలు, గుట్కా వంటి వస్తువులను విక్రయించవద్దని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించి ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే గ్రామ ప్రజలు, యువత డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎక్కడైనా అనుమానాస్పదంగా మత్తు పదార్థాల విక్రయాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ తనిఖీల్లో డాగ్ స్క్వాడ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# తొలి టీ20: జింబాబ్వేను కట్టడి చేసిన టీమిండియా బౌలర్లు

- భారత్‌తో తొలి టీ20లో తడబడిన జింబాబ్వే
- టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న టీమిండియా
- 20 ఓవర్లలో 7 వికెట్లకు 125 పరుగులు చేసిన జింబాబ్వే
- చెరో రెండు వికెట్లతో చెలరేగిన మయాంక్ యాదవ్, ప్రిన్స్ యాదవ్
- భారత్ విజయలక్ష్యం 126 పరుగులు



జింబాబ్వే పర్యటనలో హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరుగుతున్న తొలి టీ20 మ్యాచ్‌లో భారత బౌలర్లు సమష్టిగా రాణించి ఆతిథ్య జట్టును కట్టడి చేశారు. టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్న టీమిండియా, జింబాబ్వేను నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 125 పరుగులకే పరిమితం చేసింది. యువ పేసర్లు మయాంక్ యాదవ్, ప్రిన్స్ యాదవ్ తమ పదునైన బౌలింగ్‌తో ఆకట్టుకున్నారు.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వేకు ఆరంభంలోనే భారీ షాక్ తగిలింది. ఇన్నింగ్స్ మొదటి బంతికే మయాంక్ యాదవ్ తన పేస్‌తో ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్‌ను (0) ఇషాన్ కిషన్ క్యాచ్‌గా పెవిలియన్‌కు పంపాడు. ఆ తర్వాత మరో ఓపెనర్ బెన్ కరన్ (10) రెండు ఫోర్లతో దూకుడుగా కనిపించినా, ప్రిన్స్ యాదవ్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. పవర్‌ప్లే ముగిసేసరికి జింబాబ్వే 3 వికెట్లు కోల్పోయి 26 పరుగులు మాత్రమే చేసి కష్టాల్లో పడింది. కీలక ఆటగాడు, కెప్టెన్ సికిందర్ రజా (4) కూడా శివమ్ దూబే బౌలింగ్‌లో ఔట్ అవ్వడంతో జింబాబ్వే 32 పరుగులకే 4 వికెట్లు కోల్పోయింది.ఈ దశలో వెస్లీ మధెవెరె (39), ర్యాన్ బర్ల్ (26)తో కలిసి ఐదో వికెట్‌కు కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. అయితే వీరిద్దరూ నెమ్మదిగా ఆడటంతో రన్‌రేట్ పెరగలేదు. నిలకడగా ఆడిన మధెవెరె 34 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 39 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. చివరి ఓవర్లలో తాడివనాశే మరుమాని 20 బంతుల్లో 2 ఫోర్లు, ఒక సిక్సర్‌తో అజేయంగా 27 పరుగులు చేయడంతో జింబాబ్వే స్కోరు 125 పరుగులకు చేరింది. భారత బౌలర్లలో మయాంక్ యాదవ్ 4 ఓవర్లలో కేవలం 18 పరుగులిచ్చి 2 వికెట్లు పడగొట్టగా, ప్రిన్స్ యాదవ్ కూడా 4 ఓవర్లలో 19 పరుగులిచ్చి 2 వికెట్లతో రాణించాడు. శివమ్ దూబే, రవి బిష్ణోయ్ చెరో వికెట్ తీసుకున్నారు.

## భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిషేధిత పొగాకు ఉత్పత్తులపై సీసీఎస్ పోలీసుల దాడి -- రూ.1,96,430 విలువైన గుట్కా, పొగాకు ఉత్పత్తులు స్వాధీనం

మన దునియా జయశంకర్ భూపాలపల్లి జిల్లా: జులై 23



భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లాలో నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. ఈ క్రమంలో భాగంగా గురువారం సీసీఎస్ పోలీసులు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని చాముండా జనరల్ స్టోర్స్, దుర్గా జనరల్ స్టోర్స్, పవన కృష్ణ కిరాణం దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో అంబర్, ఆర్ఆర్, అనార్, జేకే, మీరాజ్ తదితర నిషేధిత పొగాకు ఉత్పత్తులను అక్రమంగా నిల్వ ఉంచి విక్రయిస్తున్నట్లు గుర్తించి, మొత్తం రూ. 1,96,430 విలువైన గుట్కా, పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో చాముండా జనరల్ స్టోర్ నడుపుతున్న ఛత్రారం సతీష్ అనే వ్యక్తిని అరెస్టు చేసి, స్వాధీనం చేసుకున్న నిషేధిత పొగాకు ఉత్పత్తులతో పాటు తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓకి అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ మాట్లాడుతూ, ప్రజారోగ్యానికి హానికరమైన నిషేధిత పొగాకు ఉత్పత్తులను నిల్వ చేయడం, విక్రయించడం లేదా రవాణా చేయడం వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రజలు ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.

# ప్రపంచకప్ ముగిశాక అర్జెంటీనా ఫుట్‌బాల్ జట్టుకు ఊహించని పరిణామం

- అమెరికాలో అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడికి చుక్కెదురు
- విమానం ఎక్కే ముందు ఏఎఫ్‌ఏ చీఫ్ టాపియాను ప్రశ్నించిన ఎఫ్‌బీఐ
- వందల మిలియన్ డాలర్ల మనీ లాండరింగ్ ఆరోపణలపై విచారణ
- అధ్యక్షుడిని విచారించలేదన్న ఏఎఫ్‌ఏ.. థర్డ్ పార్టీకి సమన్లు జారీ అయినట్లు వెల్లడి
- 300 మిలియన్ డాలర్ల నిధులపై అమెరికా ఏజెన్సీల దర్యాప్తు

2026 ఫీఫా ప్రపంచకప్ ముగిసిన తర్వాత అర్జెంటీనా ఫుట్‌బాల్ జట్టు అమెరికా నుంచి తిరుగుపయనం అవుతున్న సమయంలో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ఆ దేశ ఫుట్‌బాల్ అసోసియేషన్ (ఏఎఫ్‌ఏ) అధ్యక్షుడు క్లాడియో 'చికి' టాపియాను అమెరికా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) అధికారులు ప్రశ్నించారు. వందల మిలియన్ డాలర్ల స్పాన్సర్‌షిప్ డబ్బును యూఎస్ బ్యాంకుల ద్వారా లాండరింగ్ చేశారన్న ఆరోపణలపై ఈ విచారణ జరిగినట్లు తెలుస్తోంది.స్థానిక మీడియా కథనాల ప్రకారం.. ప్రపంచకప్ ముగిశాక అర్జెంటీనా జట్టు సభ్యులతో కలిసి టాపియా స్వదేశానికి చార్టర్ ఫ్లైట్‌లో బయల్దేరేందుకు సిద్ధమయ్యారు. విమానం ఎక్కడానికి కొద్ది క్షణాల ముందు యూఎస్ దర్యాప్తు ఏజెన్సీలు రంగంలోకి దిగాయి. ఎయిర్‌పోర్ట్‌లోని బస్సులోనే టాపియాతో పాటు ఏఎఫ్‌ఏ కోశాధికారి పాబ్లో టోవిగ్గినోను సుమారు 30 నిమిషాల పాటు ప్రశ్నించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ క్రమంలో టాపియా ఫోన్‌ను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆయన్ను అదుపులోకి తీసుకున్నారనే ప్రచారం కూడా జరగ్గా, ఏఎఫ్‌ఏ దానిని ఖండించింది. ఈ పరిణామాలపై ఏఎఫ్‌ఏ ఒక ప్రకటన విడుదల చేసింది. తమ అధ్యక్షుడు టాపియా గానీ, కోశాధికారి టోవిగ్గినో గానీ సాక్ష్యం ఇవ్వాలని యూఎస్ కోర్టులు ఆదేశించలేదని స్పష్టం చేసింది. అయితే, తమ సంస్థ అధికారులతో సహా పలువురి గురించి సాక్ష్యం ఇచ్చేందుకు ఒక థర్డ్ పార్టీని యూఎస్ గ్రాండ్ జ్యూరీ ముందు హాజరుకావాలని సమన్లు పంపిన మాట వాస్తవమేనని అంగీకరించింది. ఆ థర్డ్ పార్టీ ఎవరనేది మాత్రం వెల్లడించలేదు. 'ఇన్‌ఫోబే' అనే మీడియా సంస్థ కథనం ప్రకారం.. ఏఎఫ్‌ఏకు సంబంధించిన 300 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 2,896కోట్లు)కు పైగా వాణిజ్య ఒప్పందాలపై యూఎస్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఏఎఫ్‌ఏకు చెందిన నగదును మనీ లాండరింగ్ లేదా మోసం చేసే ఉద్దేశంతో అమెరికా బ్యాంకుల ద్వారా తరలించారా అనే కోణంలో విచారణ సాగుతోంది. బ్యాంక్ రికార్డుల ప్రకారం మిలియన్ల కొద్దీ డాలర్లు యూఎస్‌లోని వివిధ ఆర్థిక సంస్థల ద్వారా బదిలీ అయినట్లు తెలుస్తోంది. ఈ నిధులను కొద్ది రోజులు మాత్రమే ఖాతాల్లో ఉంచి, ఆ తర్వాత ఇతర ఖాతాలకు బదిలీ చేసినట్లు తేలడంతో దర్యాప్తు సంస్థలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి.



# ప్రభుత్వ వైద్యుడి సంతకం ఫోర్జరీ.. కేసు నమోదు




ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:

కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంవో చందరి సంతోష్ సంతకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ఫోర్జరీ చేశారు. దీంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకాల్లో లబ్ధి పొందేందుకు నకిలీ పత్రాలు సృష్టిస్తున్నారన్న ఆరోపణలు ఇప్పటికే ఉన్నాయి. తాజాగా ఈ ఆరోపణలకు బలం చేకూర్చేలా కామారెడ్డిలో ప్రభుత్వ వైద్యుని సంతకం, అధికారిక సీల్ నకిలీ ఘటన వెలుగులోకి వచ్చింది.

సంక్షేమ పథకాల కోసం..

సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు కొందరు ప్రభుత్వ వైద్యుని సంతకం, సీల్‌ను దుర్వినియోగం చేసినట్లు గుర్తించారు. కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంవో చందరి సంతోష్ బుధవారం కొన్ని ధృవపత్రాలను పరిశీలించగా వాటిపై ఉన్న సంతకాలు తనవి కావని, తన అనుమతి లేకుండా అధికారిక సీల్‌ను ఉపయోగించినట్లు గమనించారు. ఈ నకిలీ పత్రాలను కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు వినియోగించి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఈ విషయంపై గురువారం సాయంత్రం ఆయన కామారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇలాంటి చర్యలతో ప్రభుత్వ రికార్డుల విశ్వసనీయత దెబ్బతినడంతో పాటు వైద్యుని వృత్తిపరమైన ప్రతిష్ఠకు కూడా నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నకిలీ సంతకాలు చేసిన వారు, సీల్ దుర్వినియోగం చేసిన వారితో పాటు ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న ఇతరులను గుర్తించేందుకు దర్యాప్తు చేస్తున్నామని సీఐ నరహరి తెలిపారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## విజయ్ చివరి సినిమా 'జన నాయగన్' వచ్చేసింది.. ఫస్ట్ షోకు వెళ్లనున్న త్రిష!



తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నటుడు విజయ్, తన సినీ ప్రస్థానానికి ముగింపు పలుకుతూ నటించిన చివరి చిత్రం 'జన నాయగన్' నేడు ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. ఈ సినిమా టైటిల్ కార్డులో 'దళపతి విజయ్'కి బదులుగా 'తమిళనాడు సీఎం విజయ్' అని ప్రదర్శించనుండటం ప్రస్తుతం సినీ, రాజకీయ వర్గాల్లో రేకెత్తిస్తోంది. ఆయన రాజకీయ రంగ ప్రవేశం నేపథ్యంలో ఈ మార్పు చేసినట్లు 'ఎన్డీటీవీ' కథనం పేర్కొంది.ఇక, విజయ్ సరసన 'గిల్లి', 'లియో' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో నటించిన త్రిష కృష్ణన్, ఈ సినిమా తొలి రోజు తొలి షోను (ఉదయం 9 గంటలకు) చెన్నైలోని ఓ థియేటర్‌లో చూడనుండటం అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది. మరోవైపు కర్ణాటకలో ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కాగా, అక్కడ ఉదయం 6 గంటలకే షోలు పడ్డాయి. దీంతో తమిళనాడు సరిహద్దు ప్రాంతాలైన హోసూర్, కృష్ణగిరి నుంచి అభిమానులు పెద్ద సంఖ్యలో కర్ణాటకకు తరలివెళ్లారు.ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 30కి పైగా దేశాల్లో సుమారు 7000 నుంచి 8000 స్క్రీన్లలో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు నిర్మాత వెంకట్ కె నారాయణ గతంలో 'ఎన్డీటీవీ'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. కొత్తగా జతచేసిన ఫుటేజ్ కారణంగా సినిమా రన్ టైం కూడా పెరిగింది. 'సీఎం విజయ్' అనే కొత్త టైటిల్ కార్డు చేర్చడం వల్లే నిడివి పెరిగిందని, ప్రస్తుతం సినిమా రన్ టైం 3 గంటల 3 నిమిషాల 52 సెకన్లుగా ఉందని సెన్సార్ బోర్డు వెబ్‌సైట్ అప్‌డేట్ చేసింది.

లియో, గోట్ చిత్రాల రికార్డులను అధిగమిస్తుందా?

ఇది విజయ్ చివరి సినిమా కావడం, ఎలాంటి పోటీ లేకుండా సోలోగా రిలీజ్ అవుతుండటంతో బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధిస్తుందని అంచనాలున్నాయి. అయితే, 'లియో' (రూ. 606 కోట్లు), 'గోట్' (రూ. 458 కోట్లు) చిత్రాల రికార్డులను అధిగమించాలంటే కేవలం అడ్వాన్స్ బుకింగ్స్ సరిపోవు. తొలి వారాంతం తర్వాత కూడా సినిమా నిలకడగా రాణించడం, ఓవర్సీస్ మార్కెట్‌లో 'లియో' స్థాయి వసూళ్లు సాధించడం, అన్నింటికంటే ముఖ్యంగా బలమైన పాజిటివ్ టాక్ రావడం అత్యవసరం. ప్రస్తుత అడ్వాన్స్ బుకింగ్స్ ట్రెండ్ చూస్తుంటే 'జన నాయగన్' విజయ్ కెరీర్‌లో మరో టాప్ హిట్‌గా నిలవడం ఖాయంగా కనిపిస్తోంది. అయితే, ఆల్-టైమ్ రికార్డులు సృష్టిస్తుందా? లేదా? అన్నది మరికొద్ది రోజుల్లో తేలిపోనుంది.

## చిన్న సినిమాల్లోనే దమ్ముంటుంది: 'కర్మాఖ్య' ఈవెంట్‌లో విజయశాంతి



కొత్త ఆలోచనలు, వినూత్న కథలతో వచ్చే చిన్న సినిమాలకు ప్రేక్షకులు, మీడియా నుంచి మరింత ప్రోత్సాహం అందాల్సిన అవసరం ఉందని ప్రముఖ నటి, రాజకీయ నాయకురాలు విజయశాంతి అభిప్రాయపడ్డారు. అలాంటి చిత్రాలకు సరైన గుర్తింపు దక్కితే తెలుగు సినీ పరిశ్రమ మరింత బలోపేతం అవుతుందని స్పష్టం చేశారు. 'అదిరే అభి' (అభినయ కృష్ణ) దర్శకత్వంలో తెరకెక్కిన 'కర్మాఖ్య' సినిమా ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయశాంతి ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ వేడుకలో విజయశాంతి మాట్లాడుతూ... "పెద్ద సినిమాలతో పోలిస్తే చిన్న చిత్రాలకు లభించే మద్దతు కాస్త తక్కువే అయినప్పటికీ, నిజమైన దమ్ము, కొత్తదనం, బలమైన కథలు చిన్న సినిమాల్లోనే ఉంటాయి. ప్రేక్షకులు ఇలాంటి వైవిధ్యమైన ప్రయత్నాలను ఆదరిస్తే పరిశ్రమకు మరింత మంది కొత్త నటీనటులు, దర్శకులు వస్తారు. ముఖ్యంగా చిన్న సినిమా నిర్మాతలు నిలదొక్కుకోవాలంటే మీడియా సహకారం చాలా అవసరం. కొత్త కథలను ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లడంలో మీడియానే కీలక పాత్ర పోషిస్తుంది" అని పేర్కొన్నారు.'కర్మాఖ్య' సినిమాలో నటించిన అభినయ గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ... ఈ పాత్ర కోసం ఆమె గుండు చేయించుకోవాల్సిన అవసరం లేదని, కానీ కథపై ఉన్న అంకితభావంతోనే అలా చేశారని విజయశాంతి అభినందించారు. ఆమె పడిన కష్టానికి ప్రేక్షకులు కచ్చితంగా పెద్ద విజయాన్ని అందిస్తారనే నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఇక తన నటన కెరీర్ పై స్పందిస్తూ... ప్రస్తుతం తాను రాజకీయాల్లో బిజీగా ఉన్నందున నటించే ఆలోచన లేదని... అయితే బలమైన కథ, గుర్తుండిపోయే మంచి పాత్ర వస్తే మాత్రం ఆలోచిస్తానని వెల్లడించారు. కాగా, ఎంతో ఆసక్తి రేకెత్తిస్తున్న ఈ 'కర్మాఖ్య' చిత్రం జూలై 31న థియేటర్లలోకి రానుంది.

## 'చెన్నై లవ్ స్టోరీ'కి భారీ క్రేజ్.. హాట్ కేకుల్లా అమ్ముడైన ప్రీమియర్ టికెట్లు

యువతరం కథానాయకుడు కిరణ్ అబ్బవరం కొత్త చిత్రం 'చెన్నై లవ్ స్టోరీ' విడుదలకు ముందే బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. రేపు జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్న ఈ సినిమాకు ఒకరోజు ముందుగా ఏర్పాటు చేసిన పెయిడ్ ప్రీమియర్లకు అద్భుతమైన స్పందన లభిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లోని దాదాపు అన్ని ప్రధాన కేంద్రాల్లో టికెట్లు పూర్తిగా అమ్ముడై, షోలు హౌస్‌ఫుల్ అయ్యాయి.ప్రేక్షకుల నుంచి వస్తున్న భారీ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, పలు థియేటర్ల యాజమాన్యాలు అదనపు స్క్రీన్లను జోడిస్తున్నాయి. హైదరాబాద్‌లోని ప్రసాద్స్, ఏఎంబీ సినిమాస్, పీవీఆర్ వంటి ప్రముఖ మల్టీప్లెక్సులతో పాటు విజయవాడ, వైజాగ్, కాకినాడ, రాజమండ్రి వంటి నగరాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. సోషల్ మీడియాలో చిత్ర బృందం ఈ విషయాన్ని ప్రకటిస్తూ, షోలు సోల్డ్ అవుట్ అయినట్లు వెల్లడించింది.గతంలో కొన్ని చిత్రాలకు ఫలించిన పెయిడ్ ప్రీమియర్ల వ్యూహం, 'చెన్నై లవ్ స్టోరీ' విషయంలోనూ భారీ విజయాన్ని అందుకుంది. ఈ అడ్వాన్స్ బుకింగ్స్ ట్రెండ్ చూస్తుంటే, రేపు విడుదల కానున్న ఈ చిత్రానికి ఘనమైన ఓపెనింగ్స్ ఖాయమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మొత్తం మీద, విడుదలకు ముందే హౌస్‌ఫుల్ బోర్డులతో ఈ సినిమా ప్రేక్షకులలో భారీ అంచనాలను నెలకొల్పింది.ఈ చిత్రంలో కిరణ్ అబ్బవరం సరసన శ్రీ గౌరీ ప్రియ హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాకు రవి నంబూరి దర్శకత్వం వహించారు. మాస్ మూవీ మేకర్స్, అమృత ప్రొడక్షన్స్ బ్యానర్లపై ఎస్.కె.ఎన్, సాయి రాజేష్ నిర్మించగా, ధీరజ్ మొగిలినేని సహ నిర్మాతగా వ్యవహరించారు. కథ, స్క్రీన్‌ప్లే బాధ్యతలను దర్శకుడు రవి నంబూరితో కలిసి నిర్మాత సాయి రాజేష్ పంచుకోవడం విశేషం. 'బేబీ' లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత సాయి రాజేష్ అందిస్తున్న కథ కావడంతో 'చెన్నై లవ్ స్టోరీ'పై ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెరిగింది. ఈ చిత్రానికి మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడికానున్నాయి. కిరణ్ అబ్బవరం కెరీర్‌లో ఈ ప్రేమకథ ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి.






## మౌనం ప్రమాదకరం.. నోరు విప్పండి: మంచు లక్ష్మి

సమాజంలో జరుగుతున్న పరిణామాలపై పౌరుల మౌనం ప్రమాదకరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నోరు విప్పాలని సినీ నటి, నిర్మాత మంచు లక్ష్మి పిలుపునిచ్చారు. 'మనకెందుకులే' అని దాటుకెళ్లే మనస్తత్వాన్ని వీడి, ప్రజా సమస్యలపై గళం విప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లడఖ్ రాజ్యాంగ హక్కులు, పర్యావరణ పరిరక్షణ కోసం పోరాడుతున్న సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌కు మద్దతు ప్రకటిస్తూ ఆమె ఇన్స్టాగ్రామ్‌లో ఒక సందేశాన్ని పంచుకున్నారు.దేశంలో ఏ విపత్తు లేదా సమస్య వచ్చినా తమకేమీ పట్టనట్లు ఉండటం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విఘాతమని మంచు లక్ష్మి ఆందోళన వ్యక్తం చేశారు. అందరూ రోడ్లపైకి వచ్చి పోరాటాలు చేయాల్సిన పనిలేదని.. కనీసం సామాజిక మాధ్యమాల ద్వారానైనా గొంతు కలపడం, విషయాలపై అవగాహన పెంచుకోవడం పౌరులుగా మన బాధ్యత అని గుర్తుచేశారు. నిస్వార్థంగా ప్రజల కోసం పోరాడే వాంగ్‌చుక్ వంటి యోధులకు సమాజం అండగా నిలవాలని కోరారు. కేవలం రాజకీయ నాయకులను వేలెత్తి చూపడంతో బాధ్యత తీరిపోదని, దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పౌరులు కార్యోన్ముఖులు కావాలని కోరారు. చుట్టూ జరుగుతున్న పరిస్థితులను చూస్తూ ఊరుకోవడం తనను తీవ్రంగా కలచివేస్తోందని ఆమె భావోద్వేగానికి గురయ్యారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com